నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 15, జనవరి 2026

### తక్కెళ్ళ పాడు లో మండలస్థాయి ముగ్గుల పోటీలు



2 లో..

# సకల శుభాలను ప్రసాదించే 'పెద్ద పండుగ' సంక్రాంతి





2 లో..

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -తెలుగు రాష్ట్రాలలో అత్యంత వైభవంగా జరుపుకునే ' పెద్ద పండుగ ' సంక్రాంతి. సకల శుభములను ప్రసాదిస్తుందని, ఈ పర్వదినం వెనుక వేల సంవత్సరాల చరిత్ర ఉందని పురాణాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి పండుగ విశిష్టత ఏమనగా సూర్యుడు ధనూరాశి నుండి మకర రాశిలోకి ప్రవేశంచటాన్ని మకర సంక్రమణం అంటారని, మకరసంక్రమణ పుణ్యకాలం చాలా పవిత్రమైనదని , అత్యంత ప్రాధాన్యత గలదని చెబుతున్నారు. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణం నుండి ఉత్తరం వైపుకు తన ప్రయాణాన్ని ప్రారంభిస్తాడని, దీనినే ఉత్తరాయణ పుణ్యకాలం అంటారని, జ్యోతిశాస్త్రం ప్రకారం మకర రాశికి అధిపతి శని దేవుడని, సూర్యుడు తన కుమారుడైన శని ఇంటికి వెళ్లే రోజే సంక్రాంతి అని, ఈ రోజు తండ్రీ కొడుకుల మధ్య విభేదాలు తొలిగి ఆనందంగా గడుపుతారని వారు పేర్కొన్నారు.

## 18న సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



2 లో..

## సమస్యల పై పోరాటమే సిపిఐ ధ్యేయం

- వందేళ్ల స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు
- సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను జయప్రథం చేయండి
- ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ
- మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



2 లో..

## వందేళ్ల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సమరశంఖం

-ఈనెల 18న ఖమ్మం గడ్డపై ఎర్రదండు కవాతు
-సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



## 15 కోట్లతో మధిర పట్టణ అభివృద్ధికి కార్యాచరణ

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- మధిర మున్సిపాలిటి పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం



2 లో..

# 15 కోట్లతో మధిర పట్టణ అభివృద్ధికి కార్యాచరణ



**మధిర , జనవరి సూర్య (మేజర్ న్యూస్)**
15 కోట్ల రూపాయల వ్యయంతో మధిర పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. బుధవారం మధిర పట్టణంలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ భోగి పండుగ నాడు మధిర పట్టణ అభివృద్ధి కోసం 15 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, వీటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధిర పట్టణ ప్రజలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఓ ఏ. శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి,



పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, పంచాయతీ రాజ్ ఇఇ మహేష్ బాబు, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండగ సందర్భంగా తక్కెళ్ళ పాడు గ్రామంలో మండలస్థాయి ముగ్గుల పోటీలు.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్** :-మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామం లో వేంచేసియున్న శ్రీ లలిత రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ లు(గురువారం)15-01-2026 న మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయని నిర్వహణ కమిటీ తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి 4000 రూపాయలు, తృతీయ బహుమతి 3000 రూపాయలు, చతుర్ధ బహుమతి 2000 రూపాయలు, పంచమ బహుమతి 1000 రూపాయలు, ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమతి పాటు ముగ్గులు వేసే ప్రతి మహిళకు ముగ్గుతోపాటు కలర్స్ కూడా అందజేయబడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. కావున మహిళలు అందరూ ముగ్గుల పోటీలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ళి8:25 ాావీ, 1/14/2026ళి దీషఎ 1ఏ: --అన్నవరంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన చెన్నకేశవ రెడ్డి-- యూత్ ని ప్రోత్సహిస్తున్న సర్పంచ్ నాగరాజు కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గ్రామస్థాయి ఆటల పోటీలను మంగళవారం టిపిటిఎఫ్ (తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ )చింతకాని మండల అధ్యక్షులు,అన్నవరం గ్రామ మాజీ హెచ్ఎం చెన్నకేశవరెడ్డి, గ్రామ సర్పంచ్ భూక్య నాగరాజు ప్రారంభించారు. ముందుగా క్రికెట్ టీం ఆటగాళ్లను పరిచయం చేసుకొని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలు యువకుల్లో పిల్లలలో మానసిక ఉల్లాసాన్ని దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసే క్రీడలలో అందరూ స్నేహభావముగా మేలిగి మీ యొక్క స్కిల్ ను ప్రదర్శించి గెలుపొందిన వారికి మంచి గుర్తింపు వస్తుందని అంతేకాకుండా జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు కూడా ఈ గ్రామీణ ప్రాంతంలో ఆడిన ఆటలే ఆదర్శంగా వుంటాయని తెలిపారు. పంతాలకు పౌరుషాలకు పోకుండా స్నేహభావంతో ఆడి గ్రామానికి మంచి పేరు తేవాలని ఆయన సూచిస్తూ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ముత్యాల నాగమణి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ చల్ల సత్యనారాయణ పిడిఎస్యు మాజీ జిల్లా అధ్యక్షురాలు కోల స్వప్న చిన్న నరేష్ ప్రశాంత్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 18న సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** జనవరి 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన ఉన్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి పరిధిలో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, ఇతర కార్యక్రమాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల ప్రక్కన హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని, అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు. సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో ఉంచే విధంగా సిద్ధం చేయాలని అన్నారు.ముఖ్యమంత్రి కాన్వాయ్ కోసం మంచి వాహనాలను ఎంపిక చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలో చేస్తున్న కార్యక్రమ వివరాలను శాఖల వారీగా అందించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వందేళ్ల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సమరశంఖం



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, ఈ నెల 18న ఖమ్మం నగరంలో నిర్వహించనున్న శతాబ్ది ముగింపు ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబిర్ భాషా పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని హేమచంద్రాపురం, కోరుకొండ, తెలగారమవరం, శ్రీనగర్ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, గడ్డిగుట్ట, శేషగిరినగర్, లోతువాగు, లక్ష్మీదేవిపల్లి, అనిశెట్టిపల్లి, పట్టణపరిధిలోని రామవరం, బూడిదగడ్డ, బర్మా క్యాంపు తదితర గ్రామాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ శతాబ్ద కాలంగా ఎర్రజెండా పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తోందని, భూ పోరాటాల నుండి హక్కుల సాధన వరకు సిపిఐ అగ్రభాగాన నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఖమ్మం సభ ఒక దిక్సూచిలా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామగ్రామాన కార్మికులు, కర్షకులు, మేధావులు ఈ సభకు భారీ ఎత్తున తరలిరావాలని, ప్రజాస్వామ్య రక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశాల్లో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గెడ్డాడు నగేష్, పల్లపోతు సాయి, లగడపాటి రమేష్, లక్ష్మారెడ్డి, వైకాని కృష్ణ, రాజు, జర్పుల మురళి, సాదిక్ పాషా, సౌజన్య తదితరులు పాల్గొన్నారు

# సకల శుభాలను ప్రసాదించే ‘ పెద్ద పండుగ ‘ సంక్రాంతి

సంక్రాంతి ప్రస్తావన ఋగ్వేదం, యజుర్వేదం వంటి గ్రంథాల్లో ఉందని, సూర్యుడిని జీవదాత గా ఆరాధించే సంప్రదాయం అప్పటినుంచే మొదలైందని, దక్కన్ ప్రాంతాన్ని పరిపాలించిన శాతవాహనులు సంక్రాంతిని వ్యవసాయపండగ గా ప్రోత్సహించారని, విజయనగర సామ్రాజ్యకాలంలో ఈ పండుగ. మరింత వైభవంగా కళలు, నాట్య ప్రదర్శనలతో నిర్వహించబడిందని వారు వివరించారు. ఈ పండుగ నాలుగు రోజుల వేడుకని, మొదటి రోజు భోగి నాడు భోగిమంటలు వేస్తారని, రెండవ రోజు సంక్రాంతి ని పంటల పండుగ గా భావిస్తూ కొత్త ధాన్యం ఇంటికి వచ్చే సందర్భంగా రైతులు సూర్యుడికి కృతజ్ఞతలు తెలుపుతూ పొంగలి వండుతారని, మూడవ రోజు కనుమ నాడు వ్యవసాయం లో తమకు తోడుగా వున్న పశువులను పూజిస్తారని, ఎద్దులను, ఆవులను అలంకరించి వాటిపట్ల కృతజ్ఞతలు తెలుపుతారని, నాలుగో రోజును ముక్కనుమ గా పిలుస్తారని ఆయన వివరించారు.‘ అయ్యగారికి దండంపెట్టు ‘ అంటూ గంగిరెద్దులను ఆడించేవారు గొబ్బెమ్మలు, హరినామసంకీర్తన చేసే హరిదాసులు ఈ పండుగలో అంతర్భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. సంక్రాంతి పండుగనాడు నువ్వులు, బెల్లం, కొత్త వస్త్రాలు దానంచేయటం వల్ల పుణ్యం లభిస్తుందని జ్యోతిష్య పండితులు తెలిపారు.

# సమస్యల పై పోరాటమే సిపిఐ ధ్యేయం

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ శత వసంతాల సాక్షిగా సమస్యలపై పోరాటం, వాటి పరిష్కారమే ధ్యేయంగా మరో వందేళ్లు కూడా ముందుకు సాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ కార్యదర్శులు, పట్టణ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ల అత్యవసర సమావేశం స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ స్వతంత్రానికంటే ముందే భారత గడ్డపై ఆవిర్భవించిన సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు సిపిఐ రాజీలేని పోరాటం చేసిందని, ఈ మహా సంగ్రామంలో ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు రక్త తర్పణం చేశారని చెప్పారు. భూమి కోసం భుక్తి కోసం నిరంకుశ నిజాంను గద్దెదింపేందుకు జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నరవేల మంది ప్రాణ త్యాగాలు చేశారని, వేలాది గ్రామాలు విముక్తి పొందగా, పది వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకు ఉందని, అదే విధంగా తెలంగాణ మలిదశ పోరాటంలో సిపిఐ పెద్దన్న పాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పోరాట పటిమతో సిపిఐ వందేళ్లుగా ముందుకు సాగుతోందని, రానున్న శత వసంతం కూడా ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉత్తేజ పూరితంగా ముందడుగు వేద్దామన్నారు. దేశంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కషాయికరణ వైపు వేగంగా అడుగులేస్తోందని, హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతూ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటోందన్నారు. మోడి సర్కార్ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు కట్టబెడుతూ దేశ సంపదను కారు చౌకగా అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్ దారుల చేతుల్లో పెడుతూ దేశాన్ని పేదరికం వైపుకు పరుగులు తీయిస్తోందన్నారు. సింగరేణిని ప్రైవేటీ కరణ చేసేందుకు చూస్తోందని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టి దశాబ్దాల చరిత్ర గల సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని మండిపడ్డారు. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజానికాన్ని కట్టుబానిసలుగా మార్చేందుకు చూస్తున్న బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఇందు కోసం కమ్యూనిస్టులు ఐఖ్యత, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐఖ్యత అనివార్యమని చెప్పారు. ఈనెల 18న ఉద్యమాల పురిటిగట్ట ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వంసత ఉత్సవాల ముగింపు సభ ఐదు లక్షల మందితో వైభవంగా జరగనుందని, 40 దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు తరలి వస్తున్నారని తెలిపారు. కమ్యూనిస్టులకు పస తగ్గిందంటూ నోళ్లు పారేసుకుంటున్న వారికి కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈ శత వసంత సభ కనువిప్పు కానుందని, ఈ సభను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పోరేషన్కు జరిగే ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించేందుకు ఆయా డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు ఇప్పటి నుండే కృషి చేయాలని, ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ఎన్నికల్లో స్థానిక పరిస్థితులు, స్థితిగతుల దృష్ట్యా కలిసివచ్చే వారితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా కార్యవర్గసభ్యులు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణా చారి, బండి నర్సింహా, గుమ్మడెల్లి దుర్గ, పల్లపోతు సాయి కుమార్, పైడిపెల్లి లక్ష్మీ, కైసర్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 18న ఖమ్మంలో సిపిఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి నేటికీ 100 సంవత్సరాలు పూర్తయి 101 సంవత్సరంలో అడుగిడిన సందర్భంగా ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజీ గ్రౌండ్లో ఈనెల 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు ,జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా బుధవారం సిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించి పాల్వంచ మండలం రేగుల గూడెం, తుమ్మలగూడెం, చంద్రాల గూడెం, ఉలవనూరు, లక్ష్మీదేవి పల్లి (యు), మల్లారం, బంజర, మందెరికలపాడు, సత్యనారాయణపురం, సారికల్లు, కారేగట్టు, కిన్నెరసాని, యానం బైలు, పునుకుల, కోడిపుంజులవాగు, ప్రభాత్ నగర్ తదితర గ్రామాలలో కరపత్రాలు పంచి, పోస్టర్లు అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, యు రవీందర్, చిల్లా కృష్ణ, వెంకట ముత్యం, సత్యనారాయణపురం సర్పంచ్ జర్పుల సంధ్య, ఓర్సు సారయ్య, కోరం చంద్రశేఖర్, కారుగట్టు సర్పంచ్ వట్టం బాబురావు, వినోద్ , మోహన్ (మందెరికలపాడు సర్పంచ్) వజ్జా నారాయణ,కే బాబు, మోహన్ రావు, రేగులగూడెం సర్పంచ్ కురసం రాములు, వి జకరయ్య, పునుకుల సర్పంచ్ వజ్జా కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# మకర సంక్రమణ పుణ్యకాలం ఎంతో పవిత్రమైనది



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మకర సంక్రమణ పుణ్యకాలం ఎంతో ఎంతో పవిత్రమైనదని, అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నదని జ్యోతిష్య పండితులు ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర పుష్య బహుళ ఏకాదశి తత్కాల ద్వాదశి బుధవారం రాత్రి గం. 9. 11 ని. లకు సింహలగ్నం, అనూరాధ నక్షత్రం, వృద్ధియోగం లో రవి మకర రాశి లో ప్రవేశించాడని, మకర సంక్రమణ పురుషుడు వరాహ ( పంది )వాహనం పై విచ్చేసాడని తెలుపుతూ సంక్రమణ పురుషుడు బుధవారం రావటం వలన వ్యాపారులకు ధనలాభం కలుగుతుందని వివరించారు. సంక్రాంతి పురుషుడు మందాకినీ నామధేయంలో రావటం వలన పెద్దపదవులలో వున్నవారికి మనశ్శాంతి లోపం, వరాహ వాహనం పై విచ్చేసినందున మూషికములకు కీడు కలుగుతుందని స్పష్టపరిచారు. అలాగే సంక్రమణ పురుషుడు పసుపు రంగు గొడుగు మరియు వస్త్రములు ధరించుట వలన శుభ కార్యములు జరుగుతాయని , వెండి ఆభరణములు ధరించుట వలన వెండి వస్తువుల ధరలు పెరుగుతాయని, మామిడిపండు తినుట వలన కళాకారులకు అరిష్టమని, నిలబడివుండటం వలన సస్యానుకూల వర్షములు కురుస్తాయని, కుంకుమోదక స్నానం వలన సుఖ సౌఖ్యములు ఒనగూరుతాయని ఆయన వివరించారు. మకర సంక్రాంతి కృష్ణ పక్షం లో రావటం వలన దేశం సుభిక్షంగా ఉంటుందని, ఏకాదశి తిథి వలన ప్రజలు నూతనోత్సాహంతో ఉంటారని చణకాక్షతల వలన శనగ పంట కు నష్టం వాటిల్లుతుందని, సింహ లగ్నం వల్ల అధిక వర్షపాతం వుంటాయని ఆయన తెలిపారు. సంక్రాంతి పర్వదినమైన గురువారం నాడు తమ శక్తి కొలది ధాన్యం, బియ్యం, వస్త్రాలు, పండ్లు, కూరగాయలు దానం చేసినచో గ్రహబాధలు తొలిగి ఆయురారోగ్య భాగ్యములు కలుగునని సూర్యనారాయణ వివరించారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన" కోనేరు"

**– భోగ భాగ్యాల భోగి..సరదాల సంక్రాంతి..కమ్మనైన కనుమ**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) బుధవారం ఒక ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. కొత్త సంవత్సరంలో వచ్చిన ఈ పండుగ మీకు అంతులేని అవకాశాలను అందించాలని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ కొత్త ఆనందాలు ప్రజల జీవితంలో విరజిల్లాలని కోరారు. ఈ పండుగ ప్రేమ,నవ్వులు,శ్రేయస్సును అందించాలని, ఈ మకర సంక్రాంతి అందమైన క్షణాలను అందించాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ఇళ్లలో ఆనందాలు వెల్లివిరియాలని వేడుకుంటూ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.



# రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలకు అందకుండ చేయడం రాజకీయ కుట్రే

**–ఎస్సీ రిజర్వేషన్ల అన్యాయంపై స్పందించని దళిత జాతీయ నాయకులు..**

**– అమ్ముడుపోతున్న దళిత జాతీయ నాయకులు..**

**–అగమవుతున్న దళితుల భవిష్యత్తు..**



భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )– డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీలకు పొందుపరిచిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలు అనుభవించకుండా చేయడంలో రాజకీయ కుట్ర తాగి ఉందని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌ ల్ రాజు అన్నారు.ఎస్సీలను అణగద్రొక్కడం లో చేసే కుట్ర అని,రిజర్వేషన్ విధానంలోఈ బిసి ల కంటే ఎక్కువగా నష్టపోతున్నవారు ఎస్సీ బిడ్డలేనని ఆయన ఆరోపించారు.ఈ బి సి లకు అవకాశాలు విస్తరిస్తుంటే,ఎస్సీల హక్కులు మాత్రం క్రమంగా కుదించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్నారిజర్వేషన్లో ఎస్సీలకు జరుగుతున్న నష్టంపై జాతీయ దళిత నాయకులు మౌనం వీడకుండా ఉండడం వెనక ఉన్న అర్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దళితులారా.. రాజ్యాధికారం లేకుండా నిజమైన విముక్తి రాదని,ఇది మౌనం పాటించే సమయం కాదు,ఇది ప్రశ్నించే సమయం!ఇది వార్త కాదౌఇది ఎస్సీ జాతి గర్జన అని తెలిపారు.. ఈ బీసీలకు అవకాశాలు పెరగడంతో నేను తప్పు పట్టడం లేదు కానీ ఎస్సీల హక్కులు కోసి ఎస్సీలకు అన్యాయం చేయడం సబబు కాదన్నారు.రిజర్వేషన్లో ఎస్సీలకు జరుగుతున్న నష్టంపైమౌనం పాటించే నాయకులారా ఇకనైనా జాతికి ద్రోహం చేయకుండా ఎస్సీల కు రావలసిన హక్కుల పై పోరాటం చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# మామూళ్ల మత్తులో.. అడవిని నాశనం చేశారు

**–ఇసుకాసురుల వద్ద భారీగా ముడుపులు**

**–ఫారెస్ట్ అధికారులపై చర్యలేవి**

**–సమస్య ఎదురయ్యేసరికి జలపాతాలకు దారి అంటూ గేట్లు ఏర్పాటు.**

**–రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ.**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు ఫారెస్ట్ అధికారులు మామూళ్ల మత్తులో కళ్ళు ఉండి చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ బుధవారం అన్నారు. కళ్ళముందే ఇసుకాసురులు అడవి నంత నాశనం చేస్తుంటే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అప్పుడేమో దగ్గరుండి వృక్షాలన్నిటిని నరికించి డబుల్ రోడ్డు వేయించిన అధికారులు అన్ని అనుమతులు ఉన్నాయంటూ దర్జాగా పనులకు సహకరించారన్నారు. ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు నగదును సమకూర్చడం కోసం చెక్ పోస్టు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం జరిగిందన్నారు. ఈ రోడ్లకు పలువురు నాయకులు, ప్రజలు తిరగబడడంతో ఫారెస్ట్ అధికారులు ఇప్పుడు ప్లేట్ ఫిరాయించారన్నారు. మామూళ్ల మత్తులో ఫారెస్ట్ అధికారులు రోడ్లకు సహకరించారన్నారు. ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేవంటూ ఆ రోడ్డు మార్గాన్ని జలపాతాలకు దారులంటూ గేట్లను ఏర్పాటు చేశారన్నారు. అప్పుడున్న ఉన్నతాధికారుల అనుమతులు ఇప్పుడు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. పేద ప్రజలకు సహకరించని అధికారులు భారీ మొత్తంలో నగదు తీసుకొని బడా బాబులకు సహకరించి సుమారు ఏడు కిలోమీటర్ల మేర అడవిని నరికి రోడ్లు నిర్మించడంలో ఇసుకాసురులకు అండగా నిలిచారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇంత జరుగుతున్నా ఫారెస్ట్ ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదో అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మించడంలో భాగస్వామ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# క్రీడలు బంగారు భవిష్యత్తునిస్తాయి..



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, మంచి క్రీడా నైపుణ్యం కలిగి ఉంటే క్రీడలు బంగారు భవిష్యత్తును ఇస్తాయని ప్రముఖ వ్యాపారస్తులు మాడే మంగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతలపాడు గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగగూడెం సర్పంచ్ చింతా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మడత దంపతులు

ఇల్లందు ఆర్ సి, సూర్య (మెజర్ న్యూస్)– ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ మడత వెంకట్ గౌడ్ లు పట్టణ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ పర్వదిన సందర్భంగా ప్రతి కుటుంబ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, సకల సుఖాలు ఐరారోగ్యాలు ప్రసాదించే సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.



# మినీ మేడారం జాతర ఏర్పాట్లపై అశ్రద్ధ వద్దు

-అమ్మవార్ల వనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే
-అధికారులకు పలు సూచనలు





మణుగూరుఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మణుగూరు తోగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించనున్న మినీ మేడారం (సమ్మక్కఉసారలమ్మ జాతర) కార్యక్రమం సందర్భంగా అమ్మవారు వన ప్రాంతం నుండి గ్రామానికి వచ్చే పవిత్ర మార్గాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా అడవి మార్గంలో వెళ్లి పర్యవేక్షించారు. అమ్మవారు వచ్చే దారిలో ఉన్న వసతులు, రహదారి పరిస్థితులు, భక్తుల భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అటవీ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు, తోగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష నిర్వహించారు. జాతర సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అమ్మవారు వచ్చే దారిలో గ్రావెల్ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే గుడి ప్రాంగణంలో పరిశుభ్రత, భద్రత, తాగునీరు, విద్యుత్, శౌచాలయాలు తదితర సౌకర్యాలు, అలాగే ఆధ్యాత్మిక వాతావరణం నిలుపుకునేలా తీసుకోవాల్సిన చర్యలపై కూడా అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ పవిత్ర జాతరను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఊకె వీరయ్య గుడి పూజారి పర్షిక రాజమ్మ, సర్పంచ్ మడకం కృష్ణ, ఉప సర్పంచ్ మహేష్, ఆలయ కమిటీ మెంబర్లు, ఫారెస్ట్ అధికారులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కూనవరం ఉపసర్పంచ్ మనోజ్ సింగారం వార్డు మెంబర్ శ్వేతన్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కొదుమూరి

– భోగ భాగ్యాల భోగి..సరదాల సంక్రాంతి..కమ్మనైన కనుమ



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–కొత్త సంవత్సరంలో వచ్చిన ఈ పండుగ మీకు అంతులేని అవకాశాలను అందించాలని, అలాగే వ్యాపార వర్గాలు ఈ ప్రవ దినం నుండి మేలు జరగాలని కొత్తగూడెం ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. ఈ ఏడాది చిన్న, మధ్య, పెద్ద వ్యాపారస్తులకు లాభసాటిగా ఉంటాయని శాస్త్రాలు సైతం చెబుతున్నాయని తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ కొత్త ఆనందాలు మీ జీవితంలో విరజిల్లాలని కోరారు. ఈ పండుగ ప్రేమ, నవ్వులు,శ్రేయస్సును అందించాలని, ఈ మకర సంక్రాంతి అందమైన క్షణాలను అందించాలని అని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ఇళ్లలో ఆనందాలు వెల్లివిరియాలని వేడుకుంటూ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి - సిఐ శ్రీలక్ష్మి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మీ అన్నారు. బుధవారం ఆమె రోడ్డు భద్రత మాస ఉత్సవాల కార్యక్రమాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం మండల పరిధిలోని పెంట్లం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ వినియోగించాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదంలో గురి కాకుండా క్షేమంగా సురక్షితంగా ఉండాలని, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి, సర్పంచ్ కారం శివ, ఉపసర్పంచ్ తేజావత్ వస్రం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఖాయం

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
-పాత పాల్వంచలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– తెలంగాణా రాష్ట్రం లో ఫిబ్రవరి నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం పాత పాల్వంచ లో జరిగిన ఎన్నికల ప్రచారాన్నీ కొత్వాల ప్రారంభించారు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్ని ప్రజాభిమానంతో కొత్తగూడెం కార్పొరేషన్ లోని 60 డివిజన్ లలో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించి మేయర్ పీఠం ఎక్కడం ఖాయం అన్నారు. అదే విధంగా పాల్వంచ లోని 27 డివిజన్ లలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పని చేసి కాంగ్రెస్ గెలుపుకు కంకణం కట్టుకుని ప్రచారం గావించాలని కొత్వాల అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము కొండూరి లక్ష్మణ్ బొందిల బాలు వెంకట కృష్ణ సంపత్ ధర్మరాజుల రమేష్ యాట రాఘవ యాట వినయ్ యాట నరసింహారావు పానుగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగగా సంక్రాంతి నిలుస్తుందని పేర్కొన్నారు. పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు తమ జీవితాలను ప్రారంభించుకోవాలని, కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీపీఓ



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)– ఏజెన్సీ ఏరియాలలోని మండలాలు, గిరిజన గ్రామాలలో పనిచేయు చున్న ఉద్యోగులకు, ఉపాధ్యా యులకు, ఏజెన్సీ ఏరియా ఆదివాసి గిరిజన కుటుంబాలకు,విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులకు, సిబ్బందికి, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు బుధవారంఒక ప్రకటనలో తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలు, భోగభాగ్యాలతో విలసిల్లాలని, పంటలు సమృద్ధిగా పండి రెట్టించిన ఉత్సాహంతో గిరిజన రైతులు పండుగలు జరుపుకోవడంతో, అద్భుతమైన, సంతోషమైన ప్రగతిని ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మకర సంక్రాంతి మరియు కనుమ పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి, వారసత్వానికి ప్రతీకలని, సాంప్రదాయమైన సంక్రాంతి ఉత్సవాలు, అన్ని వర్గాల గిరిజన కుటుంబాల మధ్య బంధాన్ని పెంచుతాయని అన్నారు. ఇలాంటి శుభ సందర్భంలో ప్రేమ, వాత్సల్యం, స్నేహం, సహోదరత్వం వంటి ఆలోచనలు కలగాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఇంట భోగభాగ్యాలను నింపాలని ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరి ఒకసారి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను పరామర్శించిన గ్రామ పెద్దలు...

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీని గ్రామ పెద్దలు బుధవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యశాలలో చికిత్స పొంది మండల కేంద్రంలోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు గ్రామ పెద్దలతో కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు పానుగంటి రాఘవులు, మడివి సూర్యం, గ్రామ పెద్దలు దోసపాటి రాంబాబు, యాదాల వెంకటేశ్వర్లు, గాదె సత్యనారాయణ, షేక్ ఉమర్, తదితరులు ఉన్నారు.



# ఏదులాపురంలో సంక్రాంతి సంబరాలు

**– దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు,క్రికెట్ టోర్నమెంట్**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, ఏవైఎఫ్, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ పర్యవేక్షణలో ముగ్గుల పోటీలు, గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంటును బుధవారం నిర్వహించారు. ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు 550 మంది మహిళలు హాజరై రంగురంగుల రంగవల్లులను గీశారు. అలాగే క్రికెట్ టోర్నమెంట్ను సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ టాస్ వేయగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ స్థాయిలో కనబరిచే ప్రతిభ రాష్ట్ర, దేశస్థాయిలో రాణించేందుకు దోహదపడు తుందన్నారు. యువత చెడు వ్యసనాల వైపు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు . మహిళలలోని సృజనాత్మకతను వెలికి తీయడంతో పాటు ఐక్యంగా ఉంచేందుకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయి అన్నారు. రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దిన మహిళలు వృద్ధులు చిన్నారులకు అభినందనలు తెలపడంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మీడకంటి పెద్ద వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, 31 వ డివిజన్ కార్యదర్శి దొంతగాని వెంకన్న, మున్సిపాలిటీ నాయకులు గణపరపు వీరన్న, మేళ్లచెరువు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు డాక్టర్ రెడ్డి శ్రీనివాసరావుకి ఘన సన్మానం

**కల్లూరు సూర్య న్యూస్ జనవరి 14 :**



మండల పరిధి చిన్నకోరుకొండి గ్రామములో మలేషియా యూనివర్సిటీ డాక్టరేట్ పొందిన రెడ్డి శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ భూదాటి గీతా నారపరెడ్డి సమక్షంలో గ్రామ నాయకులు యువజన నాయకుల ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చిన్నకోరుకొండి జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూదాటి గీతా నారపరెడ్డి పలువురు డాక్టర్ రెడ్డి శ్రీనివాసరావు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గీతా నారపరెడ్డి వైస్ ప్రెసిడెంట్ రెడ్డి సుబ్బారావు రిటైర్డ్ డి ఈ చిన్నపుల్లాదాస్ తోటకూర శేషగిరిరావు పగడాల వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ రెడ్డి తిరుపతి రావు మాజీ పిఎసిఎస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు రెడ్డి వెంకటేశ్వరరావు మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తోట కనకారావు చినాల వెంకటేశ్వరరావు వడ్లమూడి కృష్ణమూర్తి ఇంటి తిరుపతిరావు ఇంటి శ్రీనివాస రావు మాడుల్గా రాములు కంభంపాటి రామారావు నామ శేషయ్య ఉప్పి నాయుడు పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాల సహాయంతో కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడులు





ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు కోడి పందేల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, డ్రోన్ల సహాయం (Drone Surveillance)తో కోడి పందేలు జరుగుతున్న స్థావరాలను గుర్తించడంలో ఖమ్మం జిల్లా పోలీసులు నిమగ్నమయ్యారు.సత్తుపల్లి సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ల నిఘా బృందాలు దాడులు నిర్వహించి కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో నిషేధిత జూద కార్యకలాపాలను అరికట్టడానికి, నిఘా పెంచి, నిందితులను పట్టుకోవడానికిడ్రోన్ కెమెరాలను ఉపయోగించి కోడి పందేలను పర్యవేక్షిస్తున్నారు, పోలీసులు డ్రోన్ కెమెరాలను ఎగురవేసి, కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను, జనసమూహాలను, పందేల రాయుళ్లను గుర్తించడం సులభమవుతోందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు.చట్టాన్ని అమలు చేయడం: కోడి పందేలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల లక్ష్యంగా డ్రోన్ల ద్వారా సమాచారం సేకరించి, దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు.నిషేధిత కార్యకలాపాలలో పట్టుబడిన వారిపై చర్యలు తీసుకోవడం,కోడి పందేలకు స్థలాలు కేటాయించిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం. సంక్షిప్తంగా, డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందాల నిఘా, నియంత్రణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారు.

# ఎంఎన్ఆర్ అడ్వర్టైజింగ్ నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**– ఖమ్మం జిల్లా ప్రముఖ కాంగ్రెస్ నాయకులు అరేంపుల బండి జగదీష్ మరియు సర్పంచ్ బండి సతీష్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఎంఎన్ఆర్ అడ్వర్టైజింగ్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఖమ్మం జిల్లా ప్రముఖ కాంగ్రెస్ నాయకులు అరేంపుల బండి జగదీష్ మరియు సర్పంచ్ బండి సతీష్ 2026 నూతన క్యాలెండర్ను ఆయన బుధవారం అరేంపుల లో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బండి సతీష్ , ఉపసర్పంచ్ దావూద్ వ్యాపారవేత్త నేలవెల్లి శ్రీనివాస్ , బండి రవి , న్యాయవాది జిన్నేక లక్ష్మణ్ , మోత్కూరి కృష్ణ , పప్పుల రమణ పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన ఎస్సై

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి 14ఊ మండలంలోని మొక్కల తండా గ్రామానికి చెందిన వ్యక్తి సెల్ ఫోన్ పోయి ఆశలు వదులుకున్న తరుణంలో ఆఫోన్ ను పోలీసులు రివకరీ బుధవారం అప్పగించారు.కారేపల్లి మండలం బొక్కలతండాకు చెందిన బానోత్ వెంకటేష్ రెండేళ్ల క్రితం తన ఒప్పో సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు తో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా లో ఫోన్ ట్రేస్ చేసి రికవరీ చేసినట్లు ఎస్సై బైరు గోపి తెలిపారు.టెక్నాలజీ వినియోగించి పోన్ రికవరీలో మహిళా కానిస్టేబుల్ భానుశ్రీ కీలక భూమిక పోషించినట్లు ఎస్ఐ తెలిపారు.సెల్ పోగొట్టుకున్న బానోత్ వెంకటేశ్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ శ్రమదాన శిబిరం

**– పరిసరాలు శుభ్రత,స్వీయ శుభ్రత ఆరోగ్యకరం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**




ప్రభుత్వ జూనియర్ కళాశాల పెనుబల్లి ఎన్ఎస్ఎస్ శీతకాల శిబిరంలో భాగంగా మండలంలోని ఎడ్లబంజర గ్రామంలో చివరి రోజు శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జినుగు రత్నాకర్ మాట్లాడుతూ 7రోజులు చేసిన శ్రమదానం గూర్చి వివరించారు. ఈ ఏడు రోజులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాన్ని శుభ్రపరచడంలో చేసిన శ్రమదానాన్ని కొనియాడారు. జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఈ గ్రామాన్ని అద్భుతమైన శ్రమదానం చేశారని వీరిని ఆదర్శంగా తీసుకొని మీ పరిసరాలను స్వీయ శుభ్రతతో పరిసరాలను, వ్యక్తిగత ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామాలలో సేవా కార్యక్రమాలు చేయడం మంచిదని విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టాలని చూపించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్యాడ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ కుమార్, కసా రావు, వేణు బాబు, మాణిక్యాలరావు, గ్రామ సర్పంచ్ రాంబాబు, గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు నరేందర్, దత్తు పాల్గొన్నారు.

# పోరాటాల స్మరణ- భవిష్యత్తు కార్యాచరణ

**-18న నూరేళ్ల సిపిఐ సమర సంబురం భాగం**

**-ఖమ్మంలో వంద అడుగుల జెండా ప్రదర్శన**













**ఖమ్మం సూర్య ప్రతినిధి**

వందేళ్ల పోరాటాలను మననం చేసుకుని త్యాగాలను స్మరించుకుని భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించే -లక్ష్యంగా ఈనెల 18న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. 2024 డిసెంబర్ 26న కాన్పూర్లో ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు జనవరి 18న ఖమ్మంలో జరిగే సభతో ముగుస్తాయని ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సమావేశంతో పాటు జాతీయ స్థాయి సెమినార్ల నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ప్రచారంలో భాగంగా బుధవారం వంద అడుగుల సిపిఐ జెండాతో ఖమ్మంలో ప్రదర్శన నిర్వహించారు. బైపాస్ రోడ్డు సిపిఐ కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రదర్శన కొత్తబస్టాండ్ మీదుగా రాపర్తి నగర్ ఫ్లైఓవర్ వరకు సాగి అక్కడి నుంచి బైపాస్ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది. ప్రదర్శనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ లక్ష్యమే ప్రజలకు హక్కుల సాధన, సమానత్వం, -సంక్షేమమని ఆ ఆశయ లక్ష్యంతో వందేళ్లుగా ముందుకు సాగుతుందన్నారు. ఓట్లు, సీట్లు, నోట్లు కమ్యూనిస్టు పార్టీ ఎజెండాలో లేవని ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే లక్ష్యంగా సిపిఐ సుదీర్ఘ ప్రయాణం సాగిందన్నారు. పాలక వర్గాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిన ప్రతిసారి సిపిఐ ప్రతిఘటించిందని హేమంతరావు గుర్తు చేశారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో ప్రజల పక్షాన పోరాడుతూ ఎందరో యోధులు ప్రాణాలను అర్పించారని వారందరికి శతాబ్ది ఉత్సవాల -సందర్భంగా నివాళులర్పిస్తూ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్య -పరిరక్షణ కమ్యూనిస్టులతోనే సాధ్యమైందని ఇప్పుటి కేంద్ర పాలకులు ప్రజాస్వామ్య మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణకు సిపిఐ మరో పోరాటానికి పిలుపునిస్తుందన్నారు. మోదీ పాలనలో దేశం కార్పొరేట్ల కబంద హస్తాల్లో చిక్కుకుందని కార్పొరేట్ల కబంద హస్తాల నుంచి ఈ దేశ సంపదను కాపాడే సత్తా కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని హేమంతరావు స్పష్టం చేశారు. ఈనెల 18న ఒక మహోత్సవంలా సిపిఐ శతాబ్ది ఉత్సవాలు సాగనున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఊరు నుంచి ప్రతి ఇంటి నుంచి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు మహాసభకు తరలి వస్తున్నారని తెలిపారు. ఖమ్మంలో మూడు ప్రదేశాల నుంచి ప్రదర్శనలు ప్రారంభమవుతాయని జనసేవాదళ్ కవాతు, కళాకారుల ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి -మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందని హేమంతరావు తెలిపారు. వైరా రోడ్డు నుంచి వచ్చే వాహనాల ద్వారా వచ్చిన వారితో ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం నుంచి సభా స్థలి ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంకు చేరుకుంటుందన్నారు. -రెండవ ప్రదర్శన నయాబజార్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమై పాత బస్టాండ్, జెడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా. ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంకు చేరుకుంటుందని హేమంతరావు తెలిపారు. ఈ మూడు ప్రదర్శనలకు సిపిఐ అగ్ర నాయకత్వం నేతృత్వం వహిస్తుందన్నారు. ఈ జెండా ప్రదర్శనలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర -సమితి సభ్యులు యర్రా బాబు, నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగునర్సింహారావు, తోట రామాంజనేయులు, సిహెచ్ సీతామహలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి -సాంబశివరెడ్డి, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ. నానబాల రామకృష్ణ. ఇటికాల రామకృష్ణ, మద్దోజు శ్రవణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, బోదా వీరన్న, సైదా, యాకూబ్, నాయకులు నంబూరి శంకర్రావుతదితరులు పాల్గొన్నారు.

## 17న సాయుధ పోరాట అమరుల సంస్మరణ సభ

**- మచ్చా వీరయ్య జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ**

**-విలేకరుల సమావేశంలో మచ్చా విద్యాసాగర్**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**




తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ అమరులు మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణ మూర్తి ల 77వ సంస్మరణ సభ ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు మచ్చా విద్యాసాగర్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సమ సమాజ నిర్మాణం కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 1949 జనవరి 17న ఆనాడు నెహ్రూ సైన్యం కాల్చి చంపారని, ఈ పోరాటంలో మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి లు అమరులు అయ్యారని తెలిపారు.

వారి జ్ఞాపకార్థం 77వ సంస్మరణ సభ ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో ఉదయం 9 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ త రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏపీ అధికార ప్రతినిధి ఐఫ్ టు ప్రసాద్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మచ్చ సూర్యనారాయణ , చావా రమేష్, దురుసోజు రమేష్ తో పాటు అనేకమంది అతిథులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఎన్ తిర్మల్ చే రచించిన మచ్చ వీరయ్య జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. గోకినపల్లిలో జరిగే సంస్మరణ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మోడెం వెంకన్న, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మచ్చ సూర్యనారాయణ, అడ్వకేట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బీఆర్ఎస్ నాయకులు పరామర్శ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణికారేపల్లి జనవరి 14మండలంలోని మంగళతండాకు బీఆర్ఎస్ నాయకులు పిల్లమర్రి వెంకటేశ్ నాయనమ్మ అనసూర్య ఇటీవల మృతి చెందింది. బుధవారం జరిగిన అనసూర్య సంస్మరణ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు కొత్తతండా సర్పంచ్ దారావత్ మంగీలాల్, మలిదశ ఉద్యకారులు సోమందుల నాగరాజు హాజరై మృతిరాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బర్మావత్ కోటి తదితరులు ఉన్నారు.

## మన తెలుగు సంప్రదాయాలను భావితరాలకు అందించాలి..

**-మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, -టేకులగూడెం గ్రామంలో సంక్రాంతి క్రీడలు సంబరాలు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి 14) సింగరేణి మండలంలోని టేకులగూడెం గ్రామపంచాయతీలో మన తెలుగు సాంస్కృతి, సంప్రదాయలను బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావులు అన్నారు. సింగరేణి మండలం టేకులగూడెంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్,పీవైఎల్, పీవోడబ్ల్యు, పీడీఎస్యు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు,యువతకు క్రికెట్,వాలీబాల్ తో పాటు పలు రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.ఈసందర్భంగా సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గుమ్మడి నర్సయ్య, పోటు రంగారావులు మాట్లాడుతూ తెలుగు పండుగలు మన సాంప్రదాయానికి ప్రతీకలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మన పండుగల యొక్క విశిష్టతను వివరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలోఉప సర్పంచ్ బిక్కసాని భాస్కర్,ప్రజాసంఘాల నాయకులు చంద్ర అరుణ,గుమ్మడి అనురాధ, గోకినపల్లి లలిత, సత్తిరెడ్డి, కోయ్యల శ్రీను, బాలు, పఠద్వి, రాకేష్, మోహన్రావు,సక్రు, వేములపల్లి వీరన్న, అనసూర్య, రంగ్య, మొగిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!



**-జుజ్జులరావు పేట గ్రామంలో అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు**

**- తరలివచ్చినఆడపడుచులు**

**- సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు**

**- విజేతలకు బహుమతులు అందజేసిన కూసుమంచి మండల మహిళ SI దివ్య శ్రీ**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**

మండలంలోని జు జ్జులరావుపేట. గ్రామ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు మహిళా లోకం పోటెత్తింది...మహిళలు రంగురంగుల రంగవల్లులతో ప్రాంగణాన్ని ఇంద్రధనుస్సులా మార్చేశారు.విజేతలకు 'నగదు' కానుకలుపోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు కూసుమంచి మండల ఎస్సై దివ్య శ్రీ చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు..ప్రథమ బహుమతి: మాలోత్ పూజిత(రూ. 5016/), ద్వితీయ బహుమతి: పల్లా కవిత (రూ.3116/), తృతీయ బహుమతి: దాట్ల జోష్న (రూ. 3016/),నాలుగోవ బహుమతి:కోడి జ్యోతి(రూ.2016/),ఐదవ బహుమతి: దాట్ల ఇందు ,(రూ.1016/)అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళలకు బహుమతులు అందజేయడం జరిగింది...ఈ సందర్భంగా SI దివ్య శ్రీ మాట్లాడుతూ..... ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. మహిళల ందరూ పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ఆమె కొనియాడారు... ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన ఆర్గనైజింగ్ కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..... కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కనతాల నాగయ్య, ఉప సర్పంచ్ మార్గం గంగా భవాని, మాజీ సర్పంచులు మందడి పద్మ, పడిశాల గోపి, వార్డు సభ్యులు, కనతాల వీరన్న, కలకొండ రాంబాయి,పడిశాల వినయ్, పడిశాల ఉపేందర్, బానోత్ మదిన్, బానోతు వీరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకొండ పున్నయ్య,మహిళ నాయకురాలు దాట్ల అనూష, యూత్ నాయకులు , శ్రీరాముల నరేష్ ,శ్రీరాముల రాము, జిల్లపల్లి ఉప్పయ్య, శేఖర్ రెడ్డి, పడిశాల కొండలు, మల్లెబోయిన వీరభద్రం, తదితరులు పాల్గొనడం జరిగింది.....

# వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**

తెలుగువారి సంప్రదా య పండుగ మకర సంక్రాత్రినీ పురస్కరిం చుకొని బుధవారం ఖమ్మం నగరం 37 డివిజన్ పెంటగడ్డ బజార్, కస్పా బజార్ సందు, నరసింహ స్వామి గుడి సందు, గుడు గుంట్ల వారి వీధి యందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు – ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా ముగిశాయి. భారతీయ సంస్కృతిని, కళలను ప్రతిబింబించేలా సాగిన ఈ పోటీలలో పలు ప్రాంతాల నుండి కళాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ చూపిన మహిళలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు కన్సిలేషన్ బహుమతులు అందజేశారు.బహుమతి ప్రధానోత్సవం ముగింపు సభలో రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ముగ్గులు కేవలం అలంకరణ మాత్రమే కాదనీ అవి మన ఇంటి ముంగిట శుభ సూచకాలనీ పేర్కొన్నారు. ఆధునిక కాలంలో అంతరించిపోతున్న ఇటువంటి జానపద కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ముగింపు వేడుకలో భాగంగా కళాకారుల ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని నింపాయి. కార్యక్రమ నిర్వాహకులు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మంద సరస్వతి, బోయినపల్లి ఉపేందర్, పిల్లలమర్రి వెంకట సూరి, విష్ణు గడ్డం, అశోక్, ఊరుకొండ ఖాదర్ బాబు,సుందరి, స్వర్ణ, వీరెల్లి లక్ష్మయ్య, చావా కిరణ్, గణేష్, పురోహిత్, దినేష్, పసుమర్తి సంతోష్, దారా ప్రసాదు, కొదుమూరి ముక్తేశ్వరరావు, మారుతి విశాల్, ఇంగువ భార్గవి పాల్గొన్నారు.

# పల్లెలో గ్రామాల్లో సందడిగా సాగిన గ్రామీణ క్రీడలు...

**-బోగిమంటలతో యువత ఆనందంతో కేరింతలు..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి 14)సింగరేణి మండలంలో సంక్రాంతి సందర్బంగా పల్లెలో గ్రామీణ క్రీడలు సందడిగా సాగాయి.సింగరేణి మండలం ఎర్రబోడు,వెంకిట్యాతండా, టేకులగూడెంలో స్త్రీ, పురుషులకు వివిధ పోటీలను నిర్వహించారు.తాడులాగుడు పోటీలు అలరించాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు తమ గ్రామాలల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ప్రముఖ న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు తన తల్లిదండ్రులు జ్ఞాపకార్ధం ఎర్రబోడులో గ్రామీణ క్రీడలు,డాన్స్, ముగ్గుల పోటీలను నిర్వహించారు .వెంకిట్యాతండాలో సర్పంచ్ బానోత్ భూలి, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్ ఆధ్వర్యంలో యువకులకు వాలిబాల్, తాడులాగుడు పోటీలను నిర్వహించారు.టేకులగూడెంలో సర్పంచ్ గుమ్మడి సందీఫ్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు.ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య చేతుల మీదిగా బహుమతులు అందజేశారు.



**బోగిమంటలతో యువత కేరింతలు**

బోగి పండుగను పురష్కరించుకోని బుధవారం తెల్లవారుజామున గ్రామాల్లో బోగి మంటలు వేసి దాని చుట్టు తిరుగుతూ నృత్యా చేశారు .విశ్వనాధపల్లిలో సహకుటుంబ సమేత వాట్సప్ గ్రూపు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామీణ క్రీడలతో అలరిస్తున్నారు.20 కుటుంబాల వారు ఒక్క దగ్గర చేరి పండుగను జరుపుకోవటంతో వారిని గ్రామస్తులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**-బహుమతులు అందించిన సర్పంచ్ కళావతి**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

భారత కమ్యూనిస్టు పార్టీ తనికెళ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో భోగి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను బుధవారం నిర్వహించారు. మండల పరిధిలోని తనికెళ్ళ సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో 108 మంది మహిళలు పాల్గొనీ వారి ప్రతిభను కనపర్చారు.కొనపర్తి విష్ణుమూర్తి అధ్యక్షత వహించి నిర్వహించిన ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గడల కళావతి,సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు,అఖిలభారత మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతా దేవి పాల్గొని ముగ్గులను తిలకించారు.ఏర్పాటు చేసిన సభలో వారు ప్రసంగింస్తు సమాజంలో సగభాగం మహిళలే అని వారి భాగస్వామ్యం తోనే అన్ని రంగాలలో ద్వారానే ప్రపంచం అభివృద్ధి చెందుతుందని అన్నారు.పురుషులు కూడా మహిళల పట్ల వివక్షత చూపకూడదని వారి హక్కులను కాపాడే బాధ్యత పురుషులు తీసుకోవాలని తెలిపారు.గ్రామంలోని ప్రజలందరూ కలిసిమెలిసి కుటుంబ సభ్యుల వలె ఉండాలని ఈర్ష ద్వేషాలు విడనాడి భోగిమంటల్లో వాటిని కాల్చివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వరరావు పిన్నం పుల్లయ్య , పెదమల్ల సత్యం మంచి కంటి వెంకటి కొర్లపాటి సురేష్ వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ బక్క నాగేంద్ర ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని సర్పంచ్ గడల కళావతి ప్రారంభించగా , జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి కవిడ పావని , ద్వితీయ బహుమతి కవిడ అమృత , తృతీయ బహుమతి కొల్లూరి శ్రీలత లకు బహుమతులను అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా పెద్దమల్ల విద్యాసాగర్, బక్క నాగేంద్రలు వ్యవహరించారు.

# మహిళల తోనే దేశాభివృద్ధి-సర్పంచ్ నిర్మల

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం ఖమ్మం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేతలు తుళ్లూరు కోటేశ్వరరావు గ్రామ సర్పంచి తుళ్లూరు నిర్మల కుమారిల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించి బహుమతులు అందించారు.మొదటి బహుమతి దూప స్వరూప, ద్వితీయ బహుమతి పామర్తి.జయవర్ధని, తృతీయ బహుమతి రూపవతు.రాణి లు పొందారు.విజేతల కు సర్పంచ్ నిర్మల కుమారి చేతుల మీదుగా అందజేశారు.. ఈ సందర్భంగా నిర్మల కుమారి మాట్లా డుతూ సమాజంలో సగభాగం మహిళలే ఉన్నారని, వారి భాగస్వామ్యంతోనే దేశఅభివృద్ధి చెందుతుందని అన్నారు. పురుషులు కూడా మహిళల పట్ల వివక్షత చూపకూడదని వారి హక్కులను కాపాడి బాధ్యత పురుషులు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసిమెలిసి కుటుంబ సభ్యుల వలె ఉండాలని ఈర్ష ద్వేషాలు విడనాడి భోగిమంటలో వాటిని కాల్చివేయాలని కోరారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించటం మహిళలకు బహుమతులు అందించడం సంతోషంగా ఉందన్నారు.ఈ పోటీలకు ఆలయ రిటైర్డ్ సూపర్నెంట్ విజయ కుమారి,తుళ్లూరు శశిలు న్యాయనిర్ణతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎల్వి నారాయణరెడ్డి, మిరియాల శ్యాం ప్రసాద్, బాణావత్ శ్రీను,ఆలయ సిబ్బంది,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కాపు దంపతులు



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ లు బుధవారం ఒక ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజే సారు. కొత్త సంవత్సరంలో వచ్చిన ఈ పండుగ ప్రజలకు అంతులేని అవకాశాలను అందించాలని వారు కోరారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ కొత్త ఆనందాలు ప్రజల జీవితంలో విరజిల్లాలని ఆకాంక్షించారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు...

**-ఆకట్టుకున్న రంగవల్లులు..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల అవతరణ దశాబ్ది ఉత్సవాలు/ సంక్రాంతి సంబరాల్లో భాగంగా హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్ వార్డు సభ్యులు రిబ్బన్ కట్ చేసి ముగ్గుల పోటీలను ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 82 మహిళా/ చిన్నారుల సమోహంగా ఉత్సాహంగా ముగ్గులు వేశారు. రంగవల్లులన్నీ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయ ప్రతీకగా వేయడం విశేషం. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం మొత్తం రంగవల్లిలుతో నిండిపోయింది. ఈ సందర్భంగా హరహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ .. మండలంలోని పలు గ్రామాల్లోని మహిళలందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందని, ముగ్గుల పోటీలు నిర్వహించడం వల్ల మన దేశ నాగరికత సంస్కృతిని కాపాడవచ్చు అని, చిన్ననాటి నుండే పిల్లలందరికీ రంగవల్లుల ప్రాముఖ్యత తల్లిదండ్రులు వివరించాలని సూచించారు. మండల ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఉన్న మండపంలో భక్తి పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 30 మంది చిన్నారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూక్య కుమారి, పానుగంటి రాఘవులు, భూక్యా బాలు, షేక్ షాజహాన్, మడివి సూర్యం, గ్రామ పెద్దలు, ఎమ్మెస్సార్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతుల ప్రధానం

**-విజేత వాసు ఎలివేన్ జట్టుకు రూ.10,116,షిల్డ్ అందజేత**

**-ద్వితీయ,తృతీయ స్థానాల్లో హనుమాన్ ఎలివేన్,శ్రీరామ్ జట్లు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలోని పడమట నరసాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు నిర్వాహకులు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. దండుమిట్ట తండాలోని మైదానం వేదికగా గత రెండు రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో 8 జట్లు పాల్గొన్నాయి. ఉత్సాహంగా సాగిన గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతొ ముగిసింది. టోర్నమెంట్‌లో పోటాపోటీగా సాగిన క్రికెట్ మ్యాచ్ లో పడమటి నర్సాపురం వాసు ఎలేవేన్ జట్టువిజేతగా నిలిచింది. గెలిచిన జట్టుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లేళ్ల గోపాలరెడ్డి రూ.10,116, షిల్డ్ ను అందచేసారు.ద్వితీయ విజేత దండు మిట్టతండా హనుమాన్ ఎలివెన్ జట్టు కు గోసు గట్టయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు గోసు రామారావు రూ. 7516,షిల్డ్ అందజేసారు. తృతీయ విజెత దండు మిట్టతండా జైశ్రీరామ్ జట్టు కు శ్రీనివాస గార్డెన్ రియల్ ఎస్టేట్ వారు రూ. 5116,షిల్డ్ అందజేసారు. టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు జూలూరుపాడు చేతన్ జూయలరీ వారు షిల్డ్ లను అందజేసారు. బహుమతుల ప్రధానోత్సవ అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ పంచాయతీ పరిధిలోని యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచడం సంతోషకరమన్నారు. గెలుపొటము కంటే క్రీడా స్ఫూర్తి గొప్పదని, యువత క్రీడల్లో మునుముందు మరింతగా రాణించాలని ఉత్సాహపరచారు. ఎలాంటి ఆటంకం లేకుండా టోర్నమెంట్ నిర్వహించిన నిర్వహులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగం చిన్న రాజు,బాదావత్ హరీష్,లేళ్ల అప్పి రెడ్డి, మాలోత్ నగేష్, పుప్పాల శ్రీను, ప్రవీణ్ రెడ్డి, నవీన్ రెడ్డి, తెల్లబోయిన నరేష్, మంగు, అంగోత్ చిన్నా, భూక్యా రమేష్, రవి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...

**- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ**



**ఖమ్మం రురల్ సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం రూరల్ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐద్వా ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ముత్తగూడెం గ్రామంలో పసుపులేటి పుల్లయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ,రమణ ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మహిళలంతా కుల,మత,ప్రాంతం అనే తేడా లేకుండా సోదరీమణుల్లా మెలగాలని సూచించారు.మతోన్మాత భావజలం మహిళలను ఒక వర్గానికే పరిమితం చేస్తూ,మరల అశాస్త్రీయమైన విద్యా విధానాన్ని ప్రవేశపెడుతూ వంటింటికే పరిమితం చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తుందని, దీన్ని తిప్పికొట్టేందుకు మహిళలంతా శాస్త్రీయమైన పద్ధతుల్లో ఆలోచించాలని సూచించారు.ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు,పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈనెల 25,26 తేదీల్లో హైదరాబాదులో జరిగే ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు.ఐద్వా మహాసభలకు అధిక సంఖ్యలో మహిళలు తరలిరావాలని కోరారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కమ్మో రూరల్ మండలంలో నాలుగు పంచాయతీల్లో పోటీ చేసి అఖండ మెజారిటీతో విజయం సాధించిన అరేకొడు సర్పంచ్ అరేంపుల రమాదేవి, ఎంవీ.పాలెం సర్పంచ్ వేగినాటి విజయ్ కుమార్,పొన్నెకల్ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు,కాచిరాజు గూడెం సర్పంచ్ మాలోత్ హరి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రేగళ్ల రాములు,ఏర్పుల జాను,రామలింగం, మల్సూర్,నారాయణ, మల్లయ్య, యాదగిరి,పున్నం సంగయ్య, చామకూరి రవి, పగడాల రవి,పూరెల్లి చిన్న రాములు,ఏర్పుల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కురుమ సంఘం యూత్ కమిటి ఏకగ్రీవం..

**-యూత్ సభ్యులు ఆదర్శంగా ఉండాలి...రమేష్**



**ఖమ్మం టౌన్ సూర్య (మేజర్ న్యూస్)** సమాజానికి ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు పాల్గొని పదిమందికి ఆదర్శంగా ఉండాలని ఖమ్మం నగర కురుమ సంఘ అధ్యక్షులు మారాటి రమేష్ పేర్కొన్నారు.ఖమ్మం నగరం కురుమ సంఘం పెద్ద కురుమ రాం మల్లేశం అధ్యక్షతన బుదవారం సమావేశాన్ని నిర్వహించారు. కురుమలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు.అనంతరం యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూత్ కమిటి అధ్యక్షులుగా ఎమ్మే రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా గోరిగే సందీప్,కోశాధికారిగా ఏనుగు వినయ్ తో పాటు పలువురిని కోర్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుముల కులదైవమైన శ్రీ బీరప్ప కామరాతి స్వామి ఆలయం వద్ద కుల పెద్దల సమక్షంలో కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా యూత్ కమిటీ నూతన అధ్యక్షులు ఎమ్మే రాంబాబు కులపెద్దలకు ముందుగా భోగి,సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు.అనంతరం రాంబాబు మాట్లాడుతూ... నగర కురుమ సంఘం పెద్దల ఆశీస్సులతో ఎన్నికైన మేము సంఘం అభివృద్ధి కోసం ఉపయోగపడతామని అన్నారు.యూత్ చెడు అలవాట్లకు బానిస కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్నతమైన విద్యను అభ్యసించి పబ్లిక్ లేద ప్రైవేట్ సంస్థ రంగాలలో ఉద్యోగాలు చేసి పదిమందికి మార్గదర్శకులుగా ఉండాలని యూత్ కు పిలుపునిచ్చారు.నగర అధ్యక్షులు మరాటీ రమేష్ మాట్లాడుతూ యూత్ చేసే ప్రతి పని కూడా సమాజ హితవు కోసం పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని యూత్ ని ఉద్దేశించి ఆయన కోరారు.ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి గౌరీ శంకర్, కోశాధికారి చిందం సైదులు,చెలోజి మల్ల మధు, జిల్లా కురుమ సంఘం నాయకులు పట్టణ కురుమ సంఘం నాయకులు కుల పెద్దలు పాల్గొని యూత్ కమిటి సభ్యులను అభినందించారు.

## "ప్రైడ్ ఆఫ్ భారత రత్న" గా మౌలాలి



**కల్లూరు జనవరి 13( సూర్య న్యూస్)** విద్యారంగంలో వినూత్న బోధనా పద్ధతులు అవలంబిస్తూ, సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న మౌలాలి మరో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జి. సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు నిర్వహించిన కార్యక్రమంలో మౌలాలి కి "ప్రైడ్ ఆఫ్ భారత రత్న" అవార్డును ఘనంగా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం మానవ హక్కుల స్థాపనకు 77 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని నిర్వహించారు. గణిత బోధనలో నూతన ఆలోచనలు, సులభమైన బోధనా పద్ధతులు అమలు చేస్తూ, ప్రత్యేకంగా మ్యాథ్స్ ల్యాబ్ ఏర్పాటు చేసి, విద్యార్థులలో గణితం పట్ల ఉన్న భయాన్ని తొలగించి, గణితాభ్యాసంపై ఆసక్తిని పెంపొందించినందుకు మౌలాలి సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.అదే విధంగా, విద్యతో పాటు భక్తి, సేవా భావం, ఆధ్యాత్మికత, సామాజిక సేవ, ఆరోగ్య సంరక్షణ (హెల్త్ కేర్) వంటి అంశాలపై సమాజంలో అవగాహన కల్పిస్తూ చేస్తున్న నిరంతర సేవలు కూడా ఈ గౌరవానికి ప్రధాన కారణంగా నిలిచాయి.ఈ ప్రతిష్టాత్మక అవార్డును కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి,తెలంగాణ సినిమా చాంబర్ చైర్మన్ పి. రామకృష్ణ గౌడ్, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ శ్రీనివాస రాజు, దైవజ్ఞ శర్మ చేతుల మీదగా జనవరి11న మౌలాలి కి అందజేశారు.ఈ సందర్భంగా మౌలాలి ని విద్యార్థులు, తల్లిదండ్రులు, సహోద్యోగులు, అలాగే పేరువంచ గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి అభినందించారు. మౌలాలి సేవలు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని పలువురు ప్రశంసించారు.

# వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**-సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంత్రి...**

**- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎంపీడీఓ**

**కల్లూరు జనవరి14(సూర్య న్యూస్)**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా యర్రబంజార గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం సర్పంచ్ గూగులోతు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొన్ని గ్రామ పంచాయతీ ఆవరణని రంగురంగుల ముగ్గులతో పండుగ వాతావరణం తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు అత్తునూరి సత్యానారాయణ రెడ్డి పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోతు శ్రీను మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ అని, భోగిమంటలతో, పిండి వంటలతో పండుగ మంచిగా జరుపుకోవాలని సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల రంగవల్లులతో గ్రామ పంచాయతీ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఎంపీడీఓ చంద్రశేఖర్ చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. పోటీల్లో 30మంది పాల్గొనగా మొదటి బహుమతి గుగులోతు సుమలత, రెండవ బహుమతి బదావత్ సింధు, మూడో బహుమతి గుగులోతు గీతిక అందుకున్నారు. ముగ్గుల పోటీల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం భోగిమంట





ఏర్పాటుచేసి మహిళలు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ రైట్స్ మహిళా అధ్యక్షులు ఏనుముల రుక్మిణి యాదవ్, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు శ్రీను, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారుతి సత్యం, ఆళ్ళ సతీష్, బి ఆర్ యస్ గ్రామ నాయకులు మాయరి రమేష్, ఎక్స్ వార్డ్ మెంబర్ సింగిశాల కోటిరత్నం, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాయరి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహానికి అంత్య క్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఇటీవల ఖమ్మం జి ఆర్ పి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మం రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫామ్ పై యాచక మహిళ మృతి చెందగా మృతురాలి వద్ద 10 సంవత్సరాల బాలుడు కూడా ఉన్నారు .ఆ బాలుడిని విచారించిన పోలీసు వారు మృతురాలి పేరు మోతే లక్ష్మి భర్త పేరు లక్ష్మణ్ కుమారుడి పేరు కిట్టు, మాది సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన వారమని ఆ బాలుడు చెప్పాడు. తదుపరిజిఆర్పి పోలీసులుమృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించుట కొరకు ఖమ్మం జిఆర్పి పోలీసులు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా ఘటనా స్థలం వద్దకు చేరుకున్న అన్నం ఫౌండేషన్ పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని మార్చరికి తరలించడం జరిగింది. మృతదేహం వద్ద ఉన్న బాలుడిని చైల్డ్ లైన్ వారికి అప్పగించిన రైల్వే పోలీస్ వారు ఈరోజు వరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ యాచక మృతదేహం గా భావించిన ఖమ్మం జిఆర్పి పోలీస్ వారు మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ చైర్మన్



అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాల మార్చురీ నుండి పోలీసుల సమక్షంలో వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని సాంప్రదాయబద్ధంగా గౌరవప్రదంగా అన్నం ఫౌండేషన్ లో ఉన్నటువంటి ఏ దిక్కులేని దివ్యాంగుల సమక్షంలో నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి అన్నం ఫౌండేషన్, రైల్వే పోలీస్ వారు తమ కుమారుడిని చైల్డ్ లైన్ ఆధీనం నుండి చైల్డ్ లైన్ సిబ్బంది సమక్షంలో పిలిపించి కుమారుడితో తలకొరివి పెట్టించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు రండి

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు అహ్వానం**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 23 నుంచి జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను నిర్వహాకులు అహ్వానించారు. బుధవారం హైద్రాబాద్ నుంచి మధిర వెళ్తున్న భట్టి మండలం లోని పైనంపల్లి టోలేట్ వద్ద స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఉత్సవాల ఏర్పాట్లు జరిగే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ పి బచ్చలకూరి నాగరాజు, కొమ్మినేని రమేష్బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెరిపోతుల బాబి, విద్యత్ కళాపీఠం ప్రతినిధులు సాదు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేటలో వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు...

**-సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంత్రి...**

**-విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన సర్పశీచ్**

**కూసుమంచి సూర్యమేజర్ న్యూస్..**





సంక్రాంతి సంబరాల్లో భాగంగా రాజుపేట గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం సర్పంచ్ బానోత్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొన్ని గ్రామపంచాయతీ ఆవరణని రంగురంగుల ముగ్గులతో పండుగ వాతావరణం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ అని, భోగిమంటలతో, పిండి వంటలతో పండుగ మంచిగా జరుపుకోవాలని సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల రంగవల్లులతో గ్రామ పంచాయతీ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సర్పంచ్ మహేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. ముగ్గుల పోటీల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం భోగిమంట ఏర్పాటుచేసి మహిళలు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోలిపురం ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు కందాల సురేందర్ రెడ్డి, వాసంశెట్టి అరుణ వెంకటేశ్వర్లు, రేల ఇంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి మోదుగు వీరభద్రశీ, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువతీ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బోగి వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో బోగి వేడుకలు అంగరంగ వైభంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి ఉత్సవాలు చేపట్టారు. నేలకొండపల్లి లో పలు దేవాలయాలలో గోదాదేవి కళ్యానం నిర్వహించారు. కోరట్లగూడెంలో బోగి మంటల వద్ద సందడి చేశారు. బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, షేక్ సైదా, షేక్ మహబూబ్, పాషా, గడిపల్లి శ్రీను, షేక్ లాల్పాషా, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన సంబురాలలో జెర్రిపోతుల అంజిని, రాయపూడి రోహిత్ తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో భోగి సంబురాలు ఘనంగా నిర్వహించారు.



# ఆరెగూడెంలో ముగ్గుల పోటీలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని ఆరెగూడెం లో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పోటీలో పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి సుజాత, రెండో బహుమతి గొలుసు పవిత్ర, మూడో బహుమతి వీనింద్ర, నాల్గొవ బహుమతి ధనమ్మ, ఐదో బహుమతి స్వర్ణ లు ాగా పోటీలో పాల్గొన్న 110 మంది కి ప్రోత్సాహాక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె విశాల, వార్డు సభ్యురాలు గొలుసు మణి, గొరింట్ల అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.